1

# ఆదికాండము:
# ఆరంభముల గ్రంథం

**చదువవలసిన అధ్యాయాలు:** 1–4, 6–8, 12, 18, 21, 22, 25, 28, 35, 37, 39–42, 45, 46, 49, 50.

**శీర్షిక**

పాత నిబంధన ప్రాథమికంగా హెబ్రీ భాషలో వ్రాయబడినా, పాత నిబంధన రచనల్లో అనేక పుస్తకాలకు గ్రీకు పేరే ఉంటుంది. ఇవి సెప్టూజెంట్‌నుండి అంటే, పాత నిబంధన యొక్క గ్రీకు తర్జుమానుండి వచ్చాయి. రెండు నిబంధనలకు మధ్య కాలంలో ఈ తర్జుమా జరిగింది. "ఆదికాండము" అంటే "ఆరంభము" అని. "ఆదియందు" అనే ఆరంభ లేఖన భాగంనుండి ఈ పేరు వచ్చింది. అనేక సంగతుల ఆరంభాన్ని ఈ రచన తెలుపుతుంది.

**పూర్వ చరిత్ర**

పాత నిబంధనలోని తొలి అయిదు పుస్తకాలు కొన్నిసార్లు "కాండ పంచకం" అని పిలువబడ్డాయి. "The Pentateuch" అనే గ్రీకు మూలంనుండి యిది వచ్చింది – దీనిని "అయిదు పుస్తకాలు" లేక "అయిదు వాల్యూములుండే పుస్తకం" అని అంటారు. పాత నిబంధనలోని తొలి అయిదు పుస్తకాలను "ధర్మశాస్త్రమంటారు." ఎందుకంటె మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రధాన భాగం అందులో ఉంది. ప్రత్యేకించి చివర నాలుగు పుస్తకాల్లో ఉంది. ఈ పుస్తకాల్లో అధిక భాగం చరిత్రను, కొంత కవిత్వాన్ని, కొంత ప్రవచనాన్ని కలిగి ఉన్నాయి.

మొదటి అయిదు పుస్తకాల లేఖకుడు మోషే. ఇశ్రాయేలీయులను చెరలోనుండి వెలుపలికి నడిపించినవాడు. ఆదికాండము అనే పుస్తకం ఎప్పుడు వ్రాయబడిందో సరిగ్గా మనకు తెలియదు. ఇశ్రాయేలీయులు అరణ్య ప్రయాణంలో ఉన్నప్పుడు జరిగి యుండవచ్చు. సీనాయి పర్వతం వద్ద ఇశ్రాయేలీయులు దాదాపు రెండు సంవత్సరాల కాలం గడిపినందున, ఆదికాండము అప్పుడు వ్రాయబడియుండవచ్చు.

ఆదికాండము ధర్మశాస్త్రపు రచనలలో ప్రత్యేకమైనది, ఎందుకంటె యూదా ప్రజల కివ్వబడిన ప్రత్యేకమైన చట్టాలు అందులో లేవు. పాత నిబంధన ఒక్క జనాంగానికి [nation] ఇశ్రాయేలీయులకు లేక యూదులకు యివ్వబడిందని జ్ఞాపకం ఉంచుకోవాలి. పాత నిబంధన లిఖితం కాక పూర్వం దేవుడు వ్రాతరూపకమైన చట్టాన్ని యివ్వలేదు.

“పితరులు” అని పిలువబడే కుటుంబ యజమానుల ద్వారా ఆయన మానవాళితో నేరుగా సంబంధం కలిగియున్నాడు. ఇశ్రాయేలు జనాంగమును వేరుపరచి వారికి ధర్మశాస్త్రము అనుగ్రహించక ముందు కాలమును గూర్చి ఆదికాండము తెలుపుతుంది.

పాత నిబంధన యూదులకు అనుగ్రహింపబడి, అందులోని ఆదికాండ గ్రంథము ధర్మశాస్త్రానికి ముందటి సంగతులను తెలుపుతున్నట్టయితే, ఆదికాండము పాత నిబంధనలో ఎందుకుంది? ఆదికాండము పాత నిబంధనకు పరిచయంగా పనిచేస్తుంది. అది ఇశ్రాయేలీయులకు తమ పూర్వ చరిత్రను తెలియజేస్తూ, వారు దేవుని ప్రత్యేకమైన జనమెలాగైయున్నారో తెలుపుతోంది. అందులో వారికి ప్రత్యేకంగా అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు చేయబడిన వాగ్దానాలు ఇవ్వబడినాయి.

ఆదికాండము మనకు ప్రాముఖ్యమైనది. ఎందుకంటె, మనకు సంబంధించిన అనేక సంగతుల ఆరంభాన్ని అది మనకు తెలుపుతుంది. మానవ జాతి ఆరంభం, వివాహపు ఆరంభం, గృహం, క్రీస్తుయేసునందు సంపూర్ణము చేయబడిన దేవుని సంకల్పము యొక్క ఆరంభమును అది మనకు తెలియజేస్తుంది.

ఆదికాండము పరిచయ గ్రంథం గనుక, కొద్ది స్థలంలోనే అనేక సంవత్సరాల సంగతి చెప్పుతుంది. ఆదికాండము 50 అధ్యాయాలలో 2,000 సంవత్సరాల సంగతి కవర్ చేయబడగా, మిగిలిన పాత నిబంధన అంతా 1,500 సంవత్సరాలలోపు కుదించబడింది. ఆదికాండపు సందేశం యొక్క ఆరంభానికి మనం డేట్ వేయలేం. ప్రతి ఒక్క వ్యక్తిని చేర్చాలనే భావనతో కాక వంశావళులు కేవలం సంతానం మీదనే తరచుగా అక్కర చూపినందున నిక్కచ్చిగా డేట్ చెప్పలేం. ఏదియెలాగున్నా, కొందరు విజ్ఞాన శాస్త్రవేత్తలు ఊహాగానాలతో కోట్ల సంవత్సరాలు ఆరోపించినా, బైబిలు మానవ ఆరంభాన్ని వాటితో పోల్చితే, యిటీవల కాలంనాటిదేయని బైబిలు చిత్రిస్తుంది.

ఈ రచన యోసేపు మరణము వద్ద ముగిస్తుంది:

**అవుట్‌లైన్**

I. లోకారంభము (1:1–2:3).

II. మానవ ఆరంభం (2:4–25).

III. పాపము యొక్క ఆరంభం (3:1–13).
   A. అవిధేయత ఆరంభం.
   B. మరణారంభం.

IV. మానవుని విమోచించు దేవుని సంకల్ప ఆరంభం (3:14–5:32).
   A. బలి ఆరంభం.
   B. హత్య ఆరంభం.
   C. చేతిపనులు, వర్తకము ఆరంభం.

V. మరల ఆరంభం (6–11).

   A. జలప్రళయం తరువాత నూతన ఆరంభం.

   B. జనముల ఆరంభం.

VI. అబ్రాహాము నిబంధన ఆరంభం (12–50).

   A. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపుల కథలు.

   B. ఇశ్రాయేలు జనాంగపు ఆరంభం.

**ఆదికాండమునుండి పాఠాలు**

మనం అల్ప జీవులనుండి పరిణామం చెందుతూ వచ్చినవాళ్ళం కామని ఆదికాండం చూపుతుంది. మనం దేవుని రూపంలో చేయబడ్డాం – మనం అలాగే మసలుకోవాలి!

దేవుడు ఒక స్త్రీకి, ఒక పురుషునికి గాను వివాహ ప్రణాళికను ఎలా నిర్ణయించాడో ఆదికాండం యొక్క ఆరంభ అధ్యాయాలు తెలుపుతాయి. మిగిలిన బైబిల్లో వివాహం చర్చించబడినప్పుడు, ఈ అధ్యాయాలు రెఫరెన్సు పాయింటుగా ఉంటాయి (మత్తయి 19:3–9).

మనుష్యుడు పాపం చేసిన వెంటనే విమోచనకొరకు దేవుడు తన ప్రణాళిక కార్య సిద్ధియగుటకు ఏర్పాటు చేశాడు (ఆదికాండము 3:15). దేవుడు తన ఏర్పాటును ఎలా పని చేయించాడో మిగిలిన పాత నిబంధన కథలో పేర్కొన్నాడు. ఈ ఏర్పాటులో ఒక అంశమేమంటే, అబ్రాహాముకు "సంతానాన్ని" వాగ్దానం చేసి క్రీస్తునందు దాన్ని నెరవేర్చ బూనడం (ఆదికాండము 22:18; గలతీయులకు 3:16, 19 చూడు).

---

## చిట్ట చివరి పరీక్ష (ఆదికాండము 22:1-19)

బైబిలు గుండా ఒక సంవత్సరం ప్రయాణం అనే స్టడీ ఆదికాండంతో ఆరంభ మౌతుంది. నీవు ఆత్మ సంబంధమైన పయనానికి కాలి జోడు ధరించి సిద్ధంగా ఉంటావని నా నిరీక్షణ. ఎందుకంటే ఇది వేగమైన ప్రయాణం.

తాను ఎక్కడ పెరిగాడో అక్కడికి ఒకడు తన కుమారుని తోడుకొనిపోయాడు. తాను ఎక్కడెక్కడ ఏం చేసాడో ఆ స్థలాలను చూపించాడు. తన మూలం ఎక్కడ ఉందో అతడు తన కుమారునికి తెలిపాడు. ఆదికాండము ఆలాటి మూలాన్ని తెలిపే గ్రంథం.

"ఆదికాండము" అంటే "ప్రారంభం" లేక "మూలము"; ఈ గ్రంథము అనేక సంగతుల ఆరంభాన్ని తెలుపుతుంది. అబ్రాహాముకు సంతాన వాగ్దానం కంటె ఎక్కువ ప్రాముఖ్యమైనది ఏదీలేదు – ఈ గ్రంథానికి అబ్రాహాము కంటె కీలకమైన పాత్ర ఏదీ లేదు. లోకమంతా విగ్రహ సంబంధమైన దేవతలవైపుకు మళ్లినప్పుడు, అతడు యింకను సత్య దేవుడైయున్న యెహోవాయందు నమ్మికయుంచాడు.

అబ్రాహాము జీవితంలో చిట్ట చివరి పరీక్షను మనం గమనిద్దాం. అంతకుముందే అబ్రాహాము యొక్క విశ్వాసం పరీక్షింపబడింది కాని, 22వ అధ్యాయంలోవంటి పరీక్ష

మాత్రం ఏదీలేదు. 17:19 మరియు 21:1–3, 12, ఆ తరువాత అధ్యాయం 22ను చూడు.

I. అబ్రాహాముకు చిట్టచివరి పరీక్ష.
  A. దేవుడు అబ్రాహామును పరీక్షించాడు (22:1–19).
    1. చిట్టచివరి ఆవశ్యకత (1, 2 వచనాలు).
      ఎ. కొన్ని సంవత్సరాలు అబ్రాహాముకు దేవుని యొద్దనుండి పలుకులేదు. "బలే, బలే" అని దేవుడు చెప్పడం కొరకు అతడు నిరీక్షించియుండవచ్చు!
      బి. ఈ ఆజ్ఞ అతడు ఎదురు చూచినవాటిలో చిట్టచివరిదైయుండవచ్చు.
    2. చిట్ట చివరి జవాబు (3–10 వచనాలు).
      ఎ. అబ్రాహాము దేవునితో వాదించియుండేవాడే. వేరు మార్గాలు సూచించియుండేవాడే. సిద్ధపాటుకు ఆలస్యం చేసేవాడే. దానికి బదులు, దేవుని చిత్తం జరిగించడానికి అతడు "పెందలకడనే లేచాడు."
      బి. 5వ వచనంలోని విశ్వాసాన్ని గమనించు: "మీరు ... ఇక్కడనే ఉండుడి. నేనును ఈ చిన్నవాడును అక్కడికి వెళ్లి ... మీయొద్దకు మరల వచ్చెదము." 8వ వచనం "దేవుడే చూచుకొనును."
      సి. 120 సంవత్సరాల మనిషి మంచి యౌవనస్థుని – ఎక్కువ బలవంతుని – ఎలా బంధించియుంటాడు – అతడు తన కుమారుని పెంచాడు కదా!
    3. చివరి బహుమానం (11–19 వచనాలు).
      ఎ. అబ్రాహాము పరీక్షలో నెగ్గాడు. అబ్రాహాము విశ్వాసానికి యిది గొప్ప ఉదాహరణగా ఉపయోగించబడింది (రోమా 4:1–22; యాకోబు 2:21–23).
        (1) దేవునికంటె అబ్రాహాముకు ప్రాముఖ్యమయింది ఏదీ లేదు!
        (2) దేవునికి లోబడడంకంటె లోకంలో మనకు ఎక్కువయింది ఏదైనా ఉందా? ఉద్యోగము, ఆరోగ్యము, కుటుంబము, సొత్తు, ప్లాన్లు మరియు కలలు?
      బి. దేవుడు ఏర్పాటు చేశాడు.
      సి. దేవుడు తన నిబంధనను స్థిరపరచాడు. "సంతాన" వాగ్దానాన్ని యిచ్చాడు (18 వ.), అది క్రీస్తునందు నెరవేర్చబడింది (గలతీయులకు 3:16).
  B. అబ్రాహాము పరీక్షను ఎలా ఎదుర్కొన్నాడు (హెబ్రీయులకు 11:17–19).

1. విశ్వాసంతో అతడు పరీక్షనెదుర్కొన్నాడు (హెబ్రీయులకు 11:17).
    ఎ. ప్రసాదించు దేవునియందు అతడు విశ్వసించెను (ఆదికాండము 22:8, 15).
    బి. మహోన్నతుడగు దేవునియందు అతడు విశ్వసించెను (హెబ్రీయులకు 11:19).
2. అబ్రాహాము సమస్తం నీటుగా ఆలోచించుకోలేదు. దేవుడు ఇస్సాకును మృతులలోనుండి లేవనెత్తలేదు (హెబ్రీయులకు 11:19); దేవుడు గొఱ్ఱెపిల్లను కాదు; పొట్టేలును దయచేశాడు (ఆదికాండము 22:8), దేవుడు సమస్తాన్ని చక్కబెడతాడని విశ్వసించాడు – ఆలాగే జరిగింది!

II. మన కడపటి పరీక్ష.
  A. మన గత జీవితాల్లో మనమందరము పరీక్షలనెదుర్కొంటాం. మన జీవితాల్లో ఏదో యొకసారి చిట్టచివరి పరీక్షను మనం ఎదుర్కోవచ్చు. మనకు ఎక్కువ విలువగా ఉన్నదాన్ని వదలుకోమని.
    1. "ప్రశస్తమైనవాటిని నేను బహు చే జారుస్తుంటాను. ఎందుకంటె నా వేళ్ళను తెరవమని దేవుడంటే అది నన్ను ఎక్కువగా బాధిస్తుంది" అని Corrie ten Boom అంటాడు.
    2. దేవుని ఉద్దేశం సుఖ సంతోషాలతో ఉండేలా చేయడం కాదు; దేవుని ఉద్దేశం మనలను శ్రేష్ఠమైన ప్రజలుగా చేయాలని.
  B. మనం చివరి పరీక్ష గుండా వెళ్లినప్పుడు, దేవుడు సమర్థుడని మనం నమ్మగలమా? దేవుడు దయచేస్తాడని మనం నమ్మగలమా? సమస్తము మేలు కలుగుటకు సమకూర్చి జరిగిస్తారని మనం నమ్మగలమా (రోమా 8:28)? జవాబు "అవును!" అనేది.

ముగింపు

ప్రస్తుతము నీవు చిట్ట చివరి పరీక్ష గుండా పోతూ ఉండవచ్చు. దేవుడు నీతో ఉండును గాక. నీవు ఉత్తముడివైనా కావచ్చు, లేక కఠినుడివైనా కావచ్చు. అబ్రాహాముకు కలిగియున్న విశ్వాసాన్ని కలిగియుండు. ఆయన అనుగ్రహిస్తాడని గుర్తుంచుకో.